# ఆసియా క్రీడల ట్రయల్స్‌లో తెలంగాణ సెయిలర్లకు 4 పతకాలు



హైదరాబాద్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి): ముంబై వేదికగా జరిగిన 2026 ఆసియా క్రీడల మొదటి సెలక్షన్ ట్రయల్స్‌లో తెలంగాణ సెయిలర్లు పతకాల పంట పండించారు. వివిధ విభాగాల్లో పోటీ పడిన రాష్ట్ర క్రీడాకారులు ఒక స్వర్ణం, రెండు రజతాలు, ఒక కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయిలో రాష్ట్ర కీర్తిని చాటారు. అండర్-18 జూనియర్ స్కిఫ్ విభాగం లో లాహిరి కొమరవెల్లి-ఈశ్వ

4లో.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 18, డిసెంబర్ 2025
www.prajajyothinews.com
పేజీలు :10



## రెజెన్సీ కాలేజీలో వింటేజ్ థీమ్‌తో గాలా లంచ్

### - బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ హాజరు

వివరాలు4లో..



### ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు..

# నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలి

**- తుమ్మలూర్, మహేశ్వరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన**

**- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

6లో.

మహేశ్వరం, డిసెంబర్ 17,(ప్రజా జ్యోతి) గ్రామ పంచాయతీ ఎన్నికల మూడవ విడత పోలింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు జరగకుండా సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలో మూడవ విడుతలో 7 మండలాలో ఎన్నికలునిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మహేశ్వరం మండలంలోని తుమ్మలూర్, మహేశ్వరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీ చేయు సర్పంచి, వార్డు సభ్యుల జాబితాను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటి కప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ సంబంధిత స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరి చూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలనిప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి చిన్న పొరపాట్లుకు తావ్వివకుండా సజావుగా నిర్వహించాలన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసే

## మైలార్దేవుపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు**

**రోడ్డు పక్కన బ్లాంకెట్స్, స్వెటర్ అమ్మే షాపులోకి దూసుకెళ్లిన కారు**

**ముగ్గురు అరెస్ట్, మరో ముగ్గురు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మైలార్దేవుపల్లి పోలీసులు పోలీసులు**

వివరాలు 5లో..



### జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన

# మూడో విడత ఎన్నికల ప్రక్రియ

**- 83.56 శాతం పోలింగ్ జరిగింది**

**- కోడు అతిక్రమించిన వారిపై చర్యలు ఉంటాయి**

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వివరాలు 9లో..

# వందేమాతర గీతం భారతదేశ ఆత్మగౌరవం



**మేడ్చల్, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** భారతదేశ సంస్కృతి, హిందుత్వాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిదని మేడ్చల్ ప్రాంత వందేమాతర కమిటీ నిర్వాహకులు అన్నారు. వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం జిహెచ్ఎంసి పరిధి మేడ్చల్ ప్రాంతంలో వివేకానంద విగ్రహం నుండి ఎండిఓ కార్యాలయం వరకు మేడ్చల్ నగర వందేమాతర కమిటీ నిర్వాహకులు స్థానిక పాఠశాల విద్యార్థులతో కలిసి సామూహిక ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు తమ తమ వృత్తిలో చేసే పనుల్లో దేశం దేశ అభివృద్ధి కొరకు పని చేయాలని అన్నారు. దేశం కొరకు వందేమాతరం నినాదంతో లాటీలు, తూటాలకు లక్షల మంది ఎదురు ప్రాణ త్యాగాలతో ఎదురు నిలిచారని పేర్కొన్నారు. కేవలం వందేమాతరం నినాదంతోనే 1000 సంవత్సరాల విదేశీ ముస్లిం, బ్రిటిచర్ల అరాచక వాణిసత్వం, అరాచకాల నుండి విముక్తి లభించి స్వతంత్రం పొందామన్నారు. ఈ సందర్భంగా దేశ స్వతంత్ర ఉద్యమంలో అమరులైన వారిని మరించుకున్నారు. పార్టీలకతీతంగా ఐక్యత సామూహిక ర్యాలీని పాఠశాలల విద్యార్థులతో కలిసి నిర్వహించారు. కార్యక్రమంలో పాతూరి సుధాకర్ రెడ్డి, జల్లి శైలజ హరినాథ్, చీర్ల రమేష్, పాతూరి ప్రభాకర్ రెడ్డి, పడాల రఘురాం పటేల్, దోసడి రామచంద్రారెడ్డి, తలారి మధు ముదిరాజ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా, కొండం రమేష్ ముదిరాజ్ అలాగే సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, న్యూ లిటిల్ లిల్లీ, సంస్కార్, ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# చందానగర్ నేషనల్ హైవేపై ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలి

**- డిప్యూటీ కమిషనర్ కి వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు**




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కి చందానగర్ నేషనల్ హైవే పైన ఫుడ్ ఓవర్ బ్రిడ్జి కోసం వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా టిఎసి మెంబర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ మాజీ ఉపాధ్యక్షులు పోరెడ్డి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ... ముంబై జాతీయ రహదారి చందానగర్ బస్టాండ్ సమీపంలో రోడ్డుకు ఇరువైపులా కాలేజీలు, హాస్పిటల్స్, బ్యాంకులు, పోస్ట్ ఆఫీసులు, సూపర్ మార్కెట్లు, హెూల్ సేల్ షాపులు, కూరగాయల మార్కెట్లు మొదలైనవి ఎన్నో ఉన్నవి కాబట్టి వీటి అవసరాలకై ప్రజలు, విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్ రోడ్డుకు ఇరువైపులా వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున మీరు ఇట్టి విషయంపై వెంటనే స్పందించి ప్రజల సౌకర్యార్థం చందానగర్ బస్ స్టాప్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని భారతీయ జనతా పార్టీ తరఫున కోరుకుంటున్నాము అని అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రకాశ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు రాంరెడ్డి, వెంకటేష్, వనం శ్రీనివాస్ గుప్తా, కృష్ణదాస్, వేణుగోపాల్ గుప్తా, హరీష్ శంకర్ గౌడ్, విజయ్, ఇతరులు పాల్గొన్నారు.

# సిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**- మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా**





**శేరిలింగంపల్లి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని బుధవారం సిఆర్ ఫౌండేషన్ లో స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. సిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా సంక్షేమ కేంద్రం ఆవరణలో జరిగిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు, సిఆర్ ఫౌండేషన్ ట్రెజరర్ వి. చెన్నకేశవ రావు మాట్లాడుతూ... పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం కూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక శ్రమతో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జోస్యభట్ల కల్పన జడ్జీగా వ్యవహరించారు. ఈ పోటీలలో 75 మంది విద్యార్థినులు, మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ కేంద్రం కమిటీ సభ్యులు వి. లలిత, వంక లక్ష్మి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యువత బీఆర్ఎస్ లోకి రావాలి

**- బీ.జే.పి నుండి బీఆర్ఎస్ లోకి చేరిన కార్తిక్ కు వారి అనుచరులకు అభినందనలు...**
**- కొత్తగా పార్టీ లో చేరిన నాయకులను కలుపుకొని పోవాలి....**
**- బీఆర్ఎస్ పార్టీ లో చేరిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది..**
**- మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి**






**శేరిలింగంపల్లి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ లో అల్లావుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ నాయకులు మల్లారెడ్డి, సంగారెడ్డి రెడ్డితో కలిసి హాజరైన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కొండాపూర్ డివిజన్ బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ కార్తీక్ వారి అనుచరులతో సుమారు 50 మంది బీ.ఆర్. ఎస్ పార్టీ లో చేరిన సందర్భంగా వారిని అభినందిస్తూ బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరటానికి యువత ముందుకు వస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు బీ.ఆర్.ఎస్ పార్టీని ఆదరిస్తున్నారు అని రాబోయే కాలంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బీ.ఆర్. ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తాం అని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో చారి, రాము, అన్వర్, శివ, నాగ్ రాజ్, బల్ రాజ్, సాయి, బాబు, శ్రీను, చిన్న, పవన్, అనంత రెడ్డి, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ కార్మికులకు దుప్పట్ల పంపిణీ చేసిన గుండు గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో నగర పరిశుభ్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జిహెచ్ఎంసి కార్మికులకు దుప్పట్లను పంపిణీచేయడం హర్షణీయం ... బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. బుధవారంమియాపూర్ డివిజన్ జేపీ నగర్ కాలనీ కమాన్ వద్ద, రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, జిహెచ్ఎంసి కార్మికుల కోసం సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని దుప్పట్లను అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత రోజు రోజుకు పెరుగుతుంది, రోజు పొద్దున్న లేచి నగర పరిశుభ్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల పట్ల మన బాధ్యతను గుర్తు చేస్తూ, వారి సేవలకు గౌరవానివ్వడం, అండగా నిలవడమే మన కర్తవ్యమని గుర్తుచేస్తూ వారికి అండగా నిలుస్తూ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిన గణేష్ ముదిరాజ్ ని అభినందించారు, మన శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మన నాయకులు, కార్యకర్తలు వారికి సాధ్యమైనంత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, మాజీ కన్వీనర్ రాఘవేంద్ర రావు, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజేష్ గౌడ్, శ్రీనివాస్, వినోద్ యాదవ్, విజయేందర్, , నాగులు, శివారెడ్డి, రాము, బాబు, భాష శివా, మల్లేష్ శివరాజ్, సోనూ, రవీందర్, శ్రీధర్, రాహుల్, కాలనీ వాసులు సుమన్, మహేష్, జిహెచ్ఎంసి కార్మికులు మొదలగు వారు పాల్గొన్నారు.



# సన్నబడిపోయిన శ్వాసనాళం, విజయవంతంగా చికిత్స

- ఫినాయిల్ తాగిన యువకుడికి పెద్ద కష్టం
- 2 సెంటీమీటర్లు ఉండాల్సింది.. 8 మిల్లీమీటర్లే
- దగ్గు, కళ్లి వచ్చినా శ్వాస ఆడక తీవ్ర ఇబ్బంది
- సంక్లిష్ట శస్త్రచికిత్సతో పునరుద్ధరించిన కిమ్స్ వైద్యులు



**శేరిలింగంపల్లి,డిసెంబర్17 (ప్రజాజ్యోతి):** అనుకోకుండా జరిగి ప్రమాదంతో దానికి జరిగిన చికిత్సల కారణంగా శ్వాసనాళం సన్నబడిపోయి ఊపిరి ఆడక ఇబ్బంది పడుతున్న ఓ యువకుడికి గచ్చిబౌలిలోని కిమ్స్ ఆస్పత్రి వైద్యులు శ్వాసనాళాన్ని పునరుద్ధరించి కొత్త జీవితం ప్రసాదించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ మినిమల్ ఇన్వేసివ్, రోబోటిక్ సర్జన్ %ు% ఆంకో-థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి సి. తెలిపారు. నగరానికి చెందిన ఓ యువకుడు సుమారు రెండేళ్ల క్రితం అనుకోకుండా ఫినాయిల్ తాగాడు. దాంతో అతడి శ్వాసనాళం బాగా దెబ్బతింది. అతడి ఉదరభాగం నుంచి ఆ పదార్థాలను తొలగించేందుకు పలుమార్లు వరుసగా చికిత్సలు చేశారు. అలా క్రమక్రమంగా అతడి శ్వాసనాళం బాగా సన్నబడిపోయింది. సాధారణంగా 2 సెంటీమీటర్ల వరకు శ్వాసనాళం వ్యాసం ఉండాలి. కానీ ఈ యువకుడికి అది కేవలం 8 మిల్లీమీటర్ల స్థాయికి తగ్గిపోయింది. అలా దాదాపు మూడున్నర సెంటమీటర్ల పొడవు మేర బాగా సన్నబడింది. ఫలితంగా.. అతడికి చాలాసార్లు ఊపిరి ఆడక బాగా ఇబ్బంది పడేవాడు. కొంచెం కళ్లి వచ్చినా అది మధ్యలో ఇరుక్కుపోయి అతడు ఉక్కిరిబిక్కిరి అయిపోయేవాడు. బాగా దగ్గి, అది పోతే తప్ప మళ్లీ ఊపిరి ఆందేది కాదు. ఇలాంటి పరిస్థితుల్లో అతడు మా ఆస్పత్రికి వచ్చాడు. అతడికి అవసరమైన పరీక్షలన్నీ చేసిన తర్వాత అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేసి శ్వాసనాళాన్ని పునరుద్ధరించాల్సి ఉంటుందని నిర్ణయించాం. సాధారణంగా పేగులైతే కొంత సాగదీసి, అవసరాన్ని బట్టి కుట్టచ్చు. కానీ శ్వాసనాళం అలా కాదు. బాగా గట్టిగా ఉంటుంది. అందువల్ల దాన్ని ఎక్కువ దూరం సాగదియ్యడం కుదరదు. గరిష్ఠంగా మూడు సెంటీమీటర్ల మేర మాత్రమే సాగదీయగలం. అలాగే, దీనికి కృత్రిమంగా శ్వాసనాళాన్ని అమర్చడం కూడా కుదరదు. ఉన్నదానికే మరమ్మతు చేయాలి. లోపల క్షుణ్నంగా పరీక్షించగా.. దాదాపు మూడున్నర సెంటీమీటర్ల మేర శ్వాసనాళం సన్నబడిపోయి, పనికిరాదని తేలింది. దాంతో దాన్నంతటినీ కత్తిరించి తీసేసి, మిగిలినదాన్ని అత్యాధునిక విధానాలతో కొంత సాగదీసి బాగున్న రెండు భాగాలు కలిపి అతికించాం. దాంతో అతడి శ్వాసనాళం పూర్వస్థితికి చేరుకుంది. ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా మామూలుగా గాలి పీల్చుకుంటున్నాడు. ఇలాంటి శస్త్రచికిత్సలు చేయాలంటే అత్యంత నైపుణ్యం ఉన్న వైద్యులతో పాటు అందుకు అవసరమైన అత్యాధునిక పరికరాలు కూడా అవసరం. ఈ చికిత్సలో సీనియర్ కన్సల్టెంట్ థొరాసిక్ సర్జన్ డా. విజయ్, డా. రామ ఫణీంద్ర సహకారం అందించారు. గచ్చిబౌలి కిమ్స్ ఆస్పత్రిలో ఈ సదుపాయాలన్నీ ఉండడంతో అతడి ప్రాణాలు నిలబెట్టగలిగాం అని వివరించారు.

# ఆసియా క్రీడల ట్రయల్స్‌లో తెలంగాణ సెయిలర్లకు 4 పతకాలు



**హైదరాబాద్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** ముంబై వేదికగా జరిగిన 2026 ఆసియా క్రీడల మొదటి సెలక్షన్ ట్రయల్స్‌లో తెలంగాణ సెయిలర్లు పతకాల పంట పండించారు. వివిధ విభాగాల్లో పోటీపడిన రాష్ట్ర క్రీడాకారులు ఒక స్వర్ణం, రెండు రజతాలు, ఒక కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయిలో రాష్ట్ర కీర్తిని చాటారు. అండర్-18 జూనియర్ స్కిఫ్ విభాగంలో లాహిరి కొమరవెల్లి-ఈశ్వ సూరగాణి గౌడ్ జోడీ అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఇదే విభాగంలో దీక్షిత కొమరవెల్లి-అబ్దుల్ రహీమ్ ద్వయం స్వల్ప పాయింట్ల తేడాతో రజత పతకాన్ని గెలుచుకుంది. సీనియర్ స్కిఫ్ క్లాస్‌లో తనుజ కామేశ్వర్-ధరణి లావేటి జోడీ రజతంతో మెరవగా, వినోద్ దండు-అరవింద్ మహ్లోట్ బృందం కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. వీరి ప్రతిభను ఎంజేపీటీ కార్యదర్శి బి. సైదులు కొనియాడారు. ప్రస్తుతం ఈ విజేతలు కోచ్ శివప్రసాద్ ఆధ్వర్యంలో సుచరిత అకాడమీలో ఫిట్‌నెస్ శిక్షణ పొందుతున్నారు. లోపాలను సరిదిద్దుకుని జపాన్ ఆసియా క్రీడలకు అర్హత సాధించడమే తమ అంతిమ లక్ష్యమని యాట్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు సుహీమ్ షేక్ తెలిపారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం:

## - పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** సిరి లింగంపల్లి నియోజకవర్గంలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అధికారులతో కలిసి పరిశీలించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్బంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని, దానిలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై అధికారులు, కార్పొరేటర్ తో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగినది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని, యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, అధికారులను పిఏసి చైర్మన్ గాంధీ అదేశించడం జరిగినది. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చర్యలను వెంటనే చేపట్టాలని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని. ఎల్లమ్మబండ రోడ్డు లో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది కావున విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని మరియురోడ్డుల విస్తరణ పనులు పై అధికారులకు పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగినది. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, 100 ఫీట్ రోడ్డు విస్తరణ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని, ఈ 100 ఫీట్ రోడ్డు విస్తరణ వలన ప్రజలకు సమయం, ఇంధనం ఆదా అవుతుంది అని, మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది., ట్రాఫిక్ సమస్య నివారణకై, నాణ్యమైన ,మన్నిక గల రోడ్లను నిర్మిస్తామని, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, ప్రజలకు రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. 100 ఫీట్ రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది అని, ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.



# జిహెచ్ఎంసిలో మేడ్చల్ విలీనంతో అభివృద్ధికి దూరం

## విలీనానికి వ్యతిరేకంగా డిప్యూటీ కమిషనర్ కు బిజెపి నాయకుల వినతి




**మేడ్చల్, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ మున్సిపాలిటీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ద్వారా మేడ్చల్ ప్రాంతం అభివృద్ధికి నోచుకోకుండా ఉంటుందని మేడ్చల్ పట్టణ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ అన్నారు. బుధవారం మేడ్చల్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసిలో విలీనం చేయడానికి వ్యతిరేకిస్తూ మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. ఓ ఆర్ ఆర్ బయట ఉన్న ప్రాంతాలు ప్రజల అభిప్రాయం తీసుకోకుండా ఏ విధంగా బల్దియాలో విలీనం చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ గత మున్సిపాలిటీ ఏర్పడి అభివృద్ధి పనులు చేయలేదని, మేడ్చల్ ప్రాంతం అభివృద్ధికి వెనుకబడి ఉందని ఆరోపించారు. జిహెచ్ఎంసిలో విలీనం చేయడం వల్ల అభివృద్ధి ఆగిపోతుందని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పాతూరి ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పోతుల హరిబాబు రెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకుడు బొజ్జ రాఘవరెడ్డి, మేడ్చల్ పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి జెకట ప్రేమ్దాస్, బొజ్జ వంశీధర్ రెడ్డి, కార్యదర్శి కనుకంటి వంశీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సీఈఓ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ మండల, జిల్లా పరిషత్ సిఈఓ కార్యాలయాన్ని జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్, మండల తహసీల్దార్ కారా ్యలయాలకు కేటాయించడానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. బుధవారం జిహెచ్ఎంసి పరిధిలోని మేడ్చల్ ప్రాంతంలో ఉన్న జిల్లా పరిషత్ సిఈఓ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తాతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ కార్యాల యంలోని మొదటి అంతస్తులో, సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాన్ని గ్రౌండ్ ఫ్లోర్ లో, ప్రక్కనే ఉన్న ఎంపిడిఓ కార్యాల యాన్ని మండల తహసీల్దారు కార్యాలయానికి కేటాయించడానికి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర ్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ కార్యాల ంలోనిరెండవ అంతస్తు భవనంలో పై కప్పు స్లాబ్ నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందని అంచనాలను వేసి నివేదిక పంపాలని పంచాయతీరాజ్ ఏఈని ఆదే శిం చారు. అదే విధంగా ప్రక్కనే ఖాళీగా ఉన్న స్థలంలో జి ప్లస్ వన్ కార్యాలయ నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందనే నివేదికలు పంపాలని సూచించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలోని గదులను, మీటింగ్ హాల్ లను, ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని జిల్లా పరిషత్ సిఈఓ కాంతమ్మ కలెక్టరుకు చూపించి వివరాలు తెలియజేసారు. అనంతరం శామీర్ పేట్ లోని ఎంపిడిఓ కార్యాలయాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు .



## రెజెన్సీ కాలేజీలో వింటేజ్ థీమ్‌తో గాలా లంచ్

### - బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ హాజరు





**శేరిలింగంపల్లి,డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** ఖైరతాబాద్ దగ్గర యర్రమంజిల్లో ఉన్న రెజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హోటల్ మేనేజ్‌మెంట్ చివరి సంవత్సరం విద్యార్థులు రేడియన్స్ రెస్టారెంట్లో వింటేజ్ థీమ్‌తో కూడిన ఫ్రెంచ్ గౌర్మెట్ గాలా లంచ్ను ఘనంగా నిర్వహించారు. ఈ లంచ్ కు బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ హాజరయ్యారు. ఇందులో సంప్రదాయ యూరోపియన్ వంటకాల ప్రేరణతో ప్రొఫెషనల్ ఫైన్ డైనింగ్ ప్రమాణాలతో ఏడు కోర్సుల ప్రీ-ప్లేటెడ్ టేబుల్ డి'హోట్ మెనూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ గాలాలో 50 పైగా చార్క్యుటరీ, క్యూర్డ్ మీట్స్, సుందరంగా అలంకరించిన చీజ్ డిస్‌ప్లే, స్మోర్గాస్టార్టా (స్కాండినేవియన్ సేవరీ కేక్), ఆర్టిసన్ బ్రెడ్ కౌంటర్, సలాడ్లు, హార్స్ డోవర్స్‌తో విస్తృత వంటకాల సమాహారం అందించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది బట్టర్ స్వాన్ శిల్పం. 10 కిలోల వెన్నతో చేసిన ఈ శిల్పం విద్యార్థుల కచ్చితత్వం,సృజనాత్మకతను అద్భుతంగా ప్రతిబింబించింది. చెఫ్ నాగ మణికాంత మార్గదర్శకత్వంలో విద్యార్థులు ప్రదర్శించిన నైపుణ్యం ఈ శిల్పంలో కనిపించింది. ఈ సందర్భంగా రెజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హోటల్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ పీ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల ప్రతిభ అద్భుతమన్నారు. పరిశ్రమకు అనుగుణమైన ఆత్మవిశ్వాసంతో కూడిన నిపుణులను తీర్చిదిద్దడంలో సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెఫ్ రిజ్వాన్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సేవే అసలైన ప్రజాసేవ, దేవాలయ అభివృద్ధికి 50 వేలు విరాళం

### జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్, కాస్మోపాలిటన్ కాలనీలోని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ హాట్స్, సర్వే నెంబర్ 96/1లో ఉన్న పవిత్రమైన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధి కోసం తన స్వగృహంలో రూ. 50, వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సంప్రదాయాలకు ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తానని అన్నారు. కాలనీల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనతో పాటు దేవాలయాల సంరక్షణ, పునరుద్ధరణ కూడా సమాజ అభివృద్ధిలో కీలక భాగమేనన్న దృక్పథంతో ఈ విరాళాన్ని అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కందుల సుధాకర్ బిజెపి నాయకులు గుండె కిరణ్ కుమార్, సౌరాల నవీన్ పాల్గొన్నారు.

# ప్రజల వజ్రాయుధమైన సమాచార హక్కు చట్టం నిర్వీర్యమవుతుందా..?

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)**

ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు పునాది అయిన సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) అమల్లోకి వచ్చి దాదాపు 21 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, నేటికీ సామాన్య ప్రజలకు అది అందని ద్రాక్షలా మారిందని ఆర్‌టీఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్స్ గ్రహీత, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డ్స్ గ్రహీత రాపోలు లింగస్వామి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పర్యటించి, సమాచార హక్కు చట్టానికి సంబంధించిన సూచిక బోర్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ కనిపించిన పరిస్థితులు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయని తెలిపారు. అనేక కార్యాలయాల్లో అసంపూర్తి వివరాలు, కొన్ని చోట్ల ఫోన్ నంబర్లను కాగితాలతో మూసివేసిన బోర్డులు దర్శనమిచ్చాయని పేర్కొన్నారు. ఇది చట్టాన్ని అమలు చేస్తున్న తీరు కాదని, కేవలం పేరుకే ఉన్న ఏర్పాట్లుగా ఉన్నాయని విమర్శించారు. ఇలాంటి నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్న అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే కాదా? అని లింగస్వామి ప్రశ్నించారు. అలాగే తక్షణమే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పూర్తి సమాచారంతో కూడిన ఆర్‌టీఐ సూచిక బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలనే స్పష్టమైన ఆదేశాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాజధాని హైదరాబాద్‌లోనే పరిస్థితి ఇలా ఉంటే, గ్రామ స్థాయిలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు.



చట్టం అమల్లోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆర్‌టీఐ అంటే ఏమిటి?, ఏ కార్యాలయంలో ఎవరి వద్ద సమాచారం కోరాలి?, దరఖాస్తు ఎలా చేయాలి? అనే విషయాలపై సరైన అవగాహన లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఉన్న గొప్ప వజ్రాయుధం అని, అవినీతిని ప్రశ్నించే శక్తిని సామాన్యుడికి అందించిన చట్టమని లింగస్వామి గుర్తు చేశారు. అంతటి గొప్ప చట్టాన్ని ఆచరణలో నిర్వీర్యం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరిం చారు . ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయిల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించి, సమాచార హక్కు చట్టాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ఆయన కోరారు.

# డబ్బా నెట్‌వర్క్ పిఎం-వాణి విస్తరణను వేగవంతం

### - ఇది భారతదేశం యొక్క బిలియన్ నియోగదారుల కనెక్టివిటీ ఆశయానికి ఆజ్యం పోస్తుంది



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):** యూపీఐ చెల్లింపులు, ఆన్‌లైన్ అభ్యాసం, టెలిహెల్త్, పెరుగుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ద్వారా భారతదేశం యొక్క డిజిటల్ స్వీకరణ వేగవంతం అవుతున్నందున బలమైన, విశ్వసనీయమైన సమ్మిళిత ఇంటర్నెట్ యాక్సెస్ అవన రం చాలా కీలకంగా మారింది. ఈ జాతీయ ప్రాధాన్యతకు అడుగు పెట్టడం అనేది భారత ప్రభుత్వ పిఎం-వాణి చొరవ యొక్క అత్యంత విజయవంతమైన అమలుదారులలో ఒకటిగా ఉద్భవించిన కమ్యూనిటీ-ఆధారిత బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్‌ప్లేస్, స్కేలబుల్ విజయాన్ని ప్రదర్శిస్తుంది. వికేంద్రీకృత, కమ్యూనిటీ నేతృత్వంలోని విస్తరణను స్థిరమైన ఆర్థిక నమూనాతో కలపడం ద్వారా,డబ్బా నెట్‌వర్క్ సార్వత్రిక,సరసమైన ఇంటర్నెట్ యొక్క దృష్టిని క్షేత్రస్థాయిలో కొలవగల వాస్తవికతగా మారుస్తోంది,భారతదేశం ఒక బిలియన్ మందికి పైగా ప్రజలను ఆన్‌లైన్‌లోకి తీసుకురావాలనే దీర్ఘకాలిక దృష్టికి దగ్గరగా ఉండటానికి సహాయపడుతుంది. గత సంవత్సరంలో,డబ్బా నెట్‌వర్క్ తక్కువ సేవలు,అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాలలో వేగవంతమైన ఆన్-గ్రౌండ్ అమలును ప్రదర్శించింది,స్థానిక వ్యవస్థాపకులు,కమ్యూనిటీ భాగస్వాముల ద్వారా 73,128 పబ్లిక్ వై- ఫై హాట్‌స్పాట్‌లను అమలు చేసింది. దీని నెట్‌వర్క్ ఇప్పుడు చెల్లింపులు,పని ,విద్య,వినోదం కోసం 243,609 మంది రోజువారీ వినియోగదారులకు సేవలు అందిస్తోంది,47,540 టిబి బ్యాండ్‌విడ్త్ వినియోగించబడింది, 426,900 యాక్టివ్ హోమ్ పాస్‌లు,48,650 కొత్త కనెక్షన్ అభ్యర్థనలు ఉన్నాయి. స్థానిక ప్రొవైడర్ల నిమగ్నమైన పర్యావరణ వ్యవస్థ 23,601 హాట్‌స్పాట్‌ల అమ్మకాన్ని సులభతరం చేసింది, ఇది వాణిజ్య సాధ్యత,బలమైన కమ్యూనిటీ స్వీకరణ రెండింటినీ హైలైట్ చేసింది. అధిక మౌలిక సదుపాయాల ఖర్చులు, పరిమిత ఫైబర్ వ్యాప్తి మరియు లెగసీ మోడల్‌ల సవాళ్ల కారణంగా సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ నుండి మినహాయించబడిన కమ్యూనిటీలను ఇది అనుసంధానించింది. డబ్బా నెట్‌వర్క్ సీఈఓ వ్యవస్థాపకుడు కరం లక్ష్మణ్ మాట్లాడుతూ... భారతదేశం యొక్క కనెక్టివిటీ సవాలు కూడా దాని గొప్ప అవకాశం. బ్రాడ్‌బ్యాండ్ కోసం డిమాండ్ సార్వత్రికమైనది, కానీ సాంప్రదాయ విస్తరణ నమూనాలు ఆర్థికంగా చివరి మైలుకు సరిపోవు. స్థానిక వ్యవస్థాపకులు,కమ్యూనిటీ భాగస్వాములకు ఇంటర్నెట్ యాక్సెస్‌ను అత్యంత అవసరమైన చోట నిర్మించడానికి అధికారం ఇవ్వడం ద్వారా పీఎం-వాణి ఆ స్క్రిప్ట్‌ను తిప్పికొట్టింది. కొత్త, ఓపెన్ బ్రాడ్‌బ్యాండ్ లేయర్ పెరుగుదలను మనం చూస్తున్నాము స్కేల్,స్థోమత,నిజమైన చేరిక కోసం నిర్మించబడింది. కమ్యూనిటీ నేతృత్వంలోని మోడల్‌ల ద్వారా చివరి మైలు కనెక్టివిటీని అన్‌లాక్ చేయడానికి పిఎం-వాణి భారతదేశానికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను ఇచ్చింది,డబ్బా నెట్‌వర్క్‌లో మా లక్ష్యంకలుపుకొని,వికేంద్రీకరించబడిన,ప్రతి భారతీయుడికి నిజంగా అందుబాటులో ఉండే ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను నిర్మించడం ద్వారా ఈ దృష్టిని ముందుకు తీసుకెళ్లడం మంది రోజువారీ వినియోగదారులు బలమైన నెట్‌వర్క్ డిమాండ్ వంటి మా స్కేల్ పీఎం-వాణి ఆచరణీయమైనది మాత్రమే కాదు,పరివర్తన కలిగించేది కూడా అని నిరూపిస్తుంది.

# వరద సమస్యలకు శాశ్వత పరిష్కారం

### - కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**నాగోల్ డివిజన్ పరిధిలో ప్రజలకు ఎదురవుతున్న వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడింది. నాగోల్ మూసి నుండి ఆదర్శ్ నగర్ కాలనీ కమాన్ వరకు రూ. 6 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న వరద కాలువ స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులకు నాగోల్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చింతల అరుణ సురేందర్ యాదవ్ ఘనంగా శంకుస్థాపన చేశారు. నాగోల్ డివిజన్‌లో ప్రతి వర్షాకాలంలో అనేక కాలనీలు వరద నీటితో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ఈ సమస్యను పూర్తిగా నివారించాలనే లక్ష్యంతో ఈ వరద కాలువ నిర్మాణాన్ని చేపట్టినట్లు కార్పొరేటర్ తెలిపారు. నాగోల్ మూసి పరిధిలోని వర్షపు నీటిని క్రమబద్ధంగా వెళ్లిపోయేలా రూపొందించిన ఈ స్ట్రామ్ వాటర్ డ్రైన్ వల్ల ఆదర్శ్ నగర్ కాలనీతో పాటు పరిసర కాలనీల్లోకి నీరు చేరకుండా ఉండే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజల అవసరాలే తన పాలనకు ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్న కార్పొరేటర్ నాగోల్ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు వంటి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నామని, ప్రజలు కోరిన ప్రతి అంశంపై త్వరితగతిన స్పందించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ వరద కాలువ పనులు పూర్తయ్యాక రాబోయే వర్షాకాలంలో కాలనీల్లో నీటి నిల్వ సమస్య పూర్తిగా తగ్గి, ప్రజలు భయంలేకుండా జీవించగలుగుతారని తెలిపారు. ఈ అభివృద్ధి పనులు నాగోల్ డివిజన్ అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలుస్తాయని కార్పొరేటర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



# నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తప్పవు

**రంగారెడ్డి జిల్లా వైద్య అధికారి డాక్టర్ లలితాదేవి**

**డిఎంహెచ్ఓ కార్యాలయంలో గర్భస్థ పిండ నిర్ధారణ నిరోధక చట్టం అమలుపై జిల్లా సలహా కమిటీ సమావేశం**

**పాల్గొన్న రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి**




**రాజేంద్రనగర్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)** నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తప్పవని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి హెచ్చరించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గర్భస్థ పిండ నిర్ధారణ నిరోధక చట్టం అమలుపై జిల్లా సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అల్ట్రా సౌండ్ /స్కాన్ కేంద్రాల పనితీరు చట్టపరమైన నిబంధనల అమలు, లింగ నిర్ధారణ నిరోధానికి తీసుకుంటున్న చర్యలపై, జిల్లా వైద్యం, ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ లలిత దేవి అధ్యక్షతన విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా లలితాదేవి మాట్లాడుతూ నిబంధనకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. సమావేశంలో అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ల ఏర్పాటుకు 19 దరఖాస్తులు వచ్చాయని, రిజిస్ట్రేషన్ రెన్యువల్కు 20 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. రెన్యూవల్ దరఖాస్తులు కమిటీ ముందు ప్రతిపాదించడం జరిగిందన్నారు. అన్ని దరఖాస్తులు పి సి పి ఎన్ డి టి చట్టంలోని నిబంధనల ప్రకారం పరిశీలించి అనుమతికి జిల్లా స్థాయి కాంపిటెంట్ అథారిటీ కి నిర్ణయం తీసుకోవాల్సిందిగా ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. పి సి పి ఎన్ డి టి చట్టాన్ని కఠినంగా అమలు చేస్తూ లింగ నిర్ధారణ వంటి అక్రమ చర్యలను పూర్తిగా నివారించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు డాక్టర్ రాధిక, డాక్టర్ పూనం, డాక్టర్ వినోద్, డాక్టర్ రాకేష్, డెమో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం పనుల పర్యవేక్షించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి




**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జాతీయ రహదారి విస్తరణ శాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ విభాగం అధికారులు,ఇంజినీరింగ్ శాఖ నిపుణులతో కలిసి హయత్ నగర్ జాతీయ రహదారిపై డిపో సమీపంలో ప్రతిపాదిత ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, రహదారి వెడల్పు, పాదచారుల రాకపోకలు, వేగంగా పెరుగుతున్న వాహనాల ఒత్తిడి సమీపంలోని బస్టాండ్%-%డిపో కారణంగా ఏర్పడుతున్న ప్రమాదకర పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేశారు. ట్రాఫిక్ తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న వేళ రహదారి దాటే పాదచారులు ప్రాణాలను పణంగా పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని వారు అధికారులకు వివరించగా ఇటీవలి రోజుల్లో వినాయక నగర్ కాలనీ వద్ద రోడ్డు దాటుతుండగా ఐశ్వర్య అనే మెడికల్ విద్యార్థిని దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన ఘటన ఈ ప్రాంతంలో భద్రతా చర్యలు ఎంత అత్యవసరమో మరోమారు స్పష్టమయ్యాయి. ఈ పరిస్థితుల్లో పాదచారుల ప్రాణరక్షణ కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం అత్యవసరమని స్పష్టం చేసిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రాజెక్టు ఆమోదం నుండి నిర్మాణం ప్రారంభం వరకు ప్రతి దశను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించడంతో పాటు,ఎఫ్ఓబి పూర్తయ్యే వరకు తాత్కాలిక భద్రతా చర్యలను అమలు చేయాలని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రోడ్ విస్తరణ అధికారులు డి ఈ శ్రీకాంత్,వనస్థలిపురం ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గట్టు మల్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి కష్టపడి పని చేయాలి

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన పాలమాకుల నూతన సర్పంచ్ కోటీశ్వర్ గౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)** పాలమాకుల గ్రామ అభివృద్ధి కొరకు కష్టపడి పని చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి పిలుపునిచ్చారు. ఇటీవల సర్పంచ్ ఎన్నికలలో విజయం సాధించిన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామ నూతన సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్, ఉప సర్పంచ్ కుమార్, వార్డు సభ్యులతో కలిసి బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలు మీపై నమ్మకం నుంచి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ నమ్మకాన్ని మీరు నిలబెట్టుకోవాలన్నారు. నిత్యం గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. గ్రామంలో మిగిలి ఉన్న సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇలాంటి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు అందరితో కలిసి పని చేయాలని గ్రామా అభివృద్ధి కొరకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ యాదవ్, ఫక్రుద్దీన్, సురేష్ బాబు, విట్టల్, దశరథ్ మేస్త్రి, సత్తయ్య, పాశం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ బోయినపల్లి దర్గా ఉర్సు ఘనంగా నిర్వహణ

**-ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు**

**- 125వ ఉర్సు ఈ షరీఫ్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం**



**బోయినపల్లి, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లి కడక్‌పుర సమీపంలోని ప్రసిద్ధ దర్గా హాజ్రాత్ సయ్యద్ గుల్ అలీ షా క్రిస్టి అలీ ఖాద్రి (ఆర్.ఏ) వారి 125వ ఉర్సు ఈ షరీఫ్ ఉత్సవం మంగళవారం రాత్రి భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వాహకులు ఇమ్రాన్ టీం ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోయినపల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు హాజరయ్యారు. అతిథులు దర్గా వద్ద చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దర్గా ఉర్సులు సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకలని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్య ఓక్రవ ంలో రిజ్వాన్, షకీబ్, అజీమ్, మారుతీ గౌడ్, బలవంత్ రెడ్డి, శరత్ తదితరులు పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై దర్గా దర్శనం చేసుకున్నారు.

# సాయి సప్తగిరి కాలనీ శివాలయం నిర్మాణానికి 50 వేలు విరాళం

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘు వీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**నాగోల్ డివిజన్ సాయినగర్ కాలనీ పరిధిలోని సాయి సప్తగిరి కాలనీ యందు నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 50 వేలు విరాళంగా ఇవ్వడం జరిగింది. అన్నారు ఈ దైవకార్యంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం నాకు కల్పించిన సాయి సప్తగిరి కాలనీ శివాలయం ట్రస్ట్ వారికి, నివాసులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఆ పరమశివుడి ఆశీస్సులు డివిజన్ ప్రజలందిరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో సాయి సప్తగిరి కాలనీ అధ్యక్షులు మురళీ కృష్ణ శివాలయం ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ శర్మ పాల్గొన్నారు.

# మైలార్దేవుపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు**

**రోడ్డు పక్కన బ్లాంకెట్స్ స్వెటర్ అమ్మే షాపులోకి దూసుకెళ్లిన కారు**

**ముగ్గురు అరెస్ట్, మరో ముగ్గురు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మైలార్దేవుపల్లి పోలీసులు పోలీసులు**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)** రోడ్డు పక్కన ఉన్న షాపులోకి ఒక్కరు దూసుకెళ్లి ఇద్దరు మృతి మరో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన పైమైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మైలార్దేవుపల్లి సిఐ సత్యనారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ లో బుధవారం దుర్గా నగర్ చౌరస్తా వద్ద రోడ్డు పక్కన బ్లాంకెట్స్, స్వెట్టర్లు విక్రయించే షాపులోకి ఒక్కసారిగా వేగంగా వచ్చిన ఇన్నోవా కారు షాపులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాద ఘటనలో మధ్యప్రదేశ్ కి చెందిన ఒకే కుటుంబానికి చెందిన తండ్రి ప్రభు మహారాజ్ (60) చిన్నకొడుకు దీపక్ 20, మృతి చెందగా పెద్ద కొడుకు సత్తనాద్ (27)సంవత్సరాలు స్వల్పంగా గాయాలయ్యాడ తెలిపారు. ఈ దురదృష్ట ఘటనతో హా ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి,గత 12సంవత్సరాలుగా రోడ్డు పక్కనే బ్లాంకెట్స్, స్వెటర్లు అమ్ముకొని జీవనం సాగిస్తున్న కుటుంబంపై గగన్ పహాడ్ నుండి చాంద్రాయణ గుట్ట వైపు వెళుతున్న ఇన్నోవా కారు (%ూా 09 దీూ% 944) వాహనం అతివేగంగా షాపులోకి దూసుకెళ్లి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ఇన్నోవా లో సయ్యద్ హుస్సేన్ ను స్థానికులు చూసి వెంటనే పట్టుకొని మైలార్ దేవులపల్లి పోలీసులకు అప్పగించరు,ఈ మేరకు మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.





# బాకారం గ్రామాన్ని తిరుగులేని అభివృద్ధి చేస్తా

## వ వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి

## 148 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపు



**మొయినాబాద్:డిసెంబర్ 17(ప్రజా జ్యోతి )** పంచాయతీ ఎన్నికలలో మొయినాబాద్ మండలంలోని బాకారం గ్రామపంచాయతీ ఎన్నికలలో 1 వ వార్డు సభ్యులుగా కొంతం నాగేశ్వర్ రెడ్డి భారీ విజయం సాధించారు, బుధవారం నాగేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... 148 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించిన, గ్రామపంచాయతీ ఎన్నికలలో నాపై ఉన్న నమ్మకంతో నన్ను వార్డు సభ్యునిగా గెలిపించిన గ్రామస్తులకు నాకు సహకరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు, నాపై నమ్మకంతో విజయం చేకూర్చిన గ్రామస్తులకు రుణపడి ఉంటామన్నారు, బాకారం గ్రామాన్ని సర్పంచ్ తో కలిసి తిరుగులేని అభివృద్ధి చేస్తానని కొంతం నాగేశ్వర్ రెడ్డి తెలిపారు, భారీ మెజార్టీ అందించిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు, ఈ విజయం ఓట్లు వేసిన ప్రజలందరినీ అని హార్షం వ్యక్తం చేశారు,

## ఓల్డ్ బోయినపల్లి లో అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

### - గురుస్వామి ధర్మయ్య ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగిన పూజలు



**బోయినపల్లి, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):**ఓల్డ్ బోయినపల్లి 119వ డివిజన్ పరిధిలోని అస్మత్ పేట్, ఇన్ ఆర్ ఎస్ ఏ క్వార్టర్స్ ఎదురు వీధిలో, సాయి పూజ సామాగ్రి యజమాని కూచన ఈశ్వర్ నేత నివాసంలో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కూచన ఈశ్వర్ నేత వారి కుమారులు కూచన నూతన్ స్వామి, కూచన తరుణ్ స్వామి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించగా, గురుస్వామి గొంగడి ధర్మయ్య పూజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి పూజకు ముఖ్య అతిథులుగా ఓల్డ్ బోయినపల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, బాలానగర్ మాజీ కార్పొరేటర్ నరేంద్ర చారి, కుతాడి రవికుమార్, బుర్ర యాదగిరి, అల్వాల్ సిటిజన్ కాలనీ అధ్యక్షులు బండారి రాము హాజరై అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# డివిజన్ల పునర్విభజనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

**ఎంఐఎంకు అనుకూలంగా డివిజన్ల విభజన**

**శంషాబాద్, మణికొండలో డివిజన్లను పెంచాలి**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి,మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**జిహెచ్ఎంసి డివిజన్లో పునర్విభజన వ్యతిరేకిస్తూ రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ముందు బిజెపి ధర్నా, ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**






**రాజేంద్రనగర్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)** జిహెచ్ఎంసి డివిజన్ల పునర్విభజనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి,మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి డివిజన్లో పునర్విభజన వ్యతిరేకిస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం ముందు బిజెపి ధర్నా, ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మహానగరాన్ని శివారు ప్రాంతాల్లో ఉన్న మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేస్తూ ఈ మహానగరాన్ని 150 నుంచి 300 వార్డుగా డీ లిమిటేషన్ చేస్తూ ఇచ్చిన ఈ నోటిఫికేషన్ ను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాజేంద్ర నగర్ నియోజక వర్గ లోని నార్సింగి మున్సిపాలిటీ లో దాదాపు 40 నుంచి 50 వేల ఓట్లు ఉన్న చోట మూడు డివిజన్ గా విభజించారన్నారు. మరియు జిహెచ్ఎంసి ప్రాంతం లో సుమారుగా 3 లక్షల ఓట్లు ఉన్న ప్రాంతం లో 5 డివిజన్ లను 7 డివిజన్ గా విభజించారని, అదే విధంగా శంషాబాద్ లో ఉన్న ప్రాంతాన్ని కేవలం 2 డివిజన్ లుగా చేస్తూ, మరియు ఆ చుట్టూ పక్కల ఏదైతే జలపల్లి మున్సిపాలిటీ ప్రాంతాని కేవలం 50 వేల ఓట్లు ఉన్న జలపల్లి 3 డివిజన్ లుగా చేయడం జరిగిందో కేవలం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మహా నగరాన్ని ఎంఐఎం పార్టీకి దారాదత్తం చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని పేర్కొన్నారు. జిహెచ్ఎంసి వార్డుల పునర్విభజన విభజన చేయడం జరిగిందో ఎటువంటి సలహాలు సూచనలు తీసుకోకుండా ఈరోజు హైదరాబాద్ దారుసలం లో ఎంఐఎం పార్టీకి దారాదత్తం చేయడానికి డెలిమిటేషన్ చేయడం జరిగిందని, పూర్తి అర్థం అవుతుంది కాబట్టి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహా నగరం లోని అన్ని మున్సిపాలిటీ లలో ఈ ధర్నా కార్యక్రమంలో నిర్వహించడం జరిగిందన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే డీ లిమిటేషన్ చేయడం జరిగిందో ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బీజేపీ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం కచ్చితంగా శాస్త్రీయ బంధంగా పునర్విభజన ఏ విధంగా విభజన చేయాల్సిన అవసరం ఉందో ఆ విధంగా చేయాలని బీజేపీ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ ప్రాంతాల్లో జరిగిన విభజనను వ్యతిరేకిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుతం నిర్వహించిన విభజన అశాస్త్రీయ బద్ధంగా జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహానగరంలో శివారు ప్రాంతాలను విలీనం చేస్తూ మజ్లిస్ పార్టీకి దారాదత్తం చేసేందుకు దారుస్సలాం బానిసగా మారిందని ఈ విభజన ఏఐఎంఐఎం పార్టీని బలపరచడానికి మజ్లిస్ పార్టీకి భానిసగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ తప్పుడు నిర్ణయాన్ని తీసుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ సమాజాన్ని అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లా రెడ్డి, గోల్కొండ జిల్లా ఇంచార్జి శ్రీధర్,రంగా రెడ్డి జిల్లా కోశాధికారి కొంరయ్య, అత్తాపూర్ కార్పొరేటర్ మొంద్రా సంగీత గౌరీ శంకర్, అత్తాపూర్ డివిజన్, రాజేంద్ర నగర్ డివిజన్ అధ్యక్షులు విజయ్, డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, బబ్లూ, శ్రీకాంత్ రెడ్డి, ఏన్ను శంకర్ రెడ్డి, నిఖిల్, రామ రావు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలి

**- తుమ్మలూర్, మహేశ్వరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన**

**- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**










**మహేశ్వరం, డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి)** గ్రామ పంచాయతీ ఎన్నికల మూడవ విడత పోలింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లుజరగకుండా సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలో మూడవ విడుతలో 7 మండలాలో ఎన్నికలునిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మహేశ్వరం మండలంలోని తుమ్మలూర్, మహేశ్వరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీ చేయు సర్పంచి, వార్డు సభ్యుల జాబితాను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటి కప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ సంబంధిత స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరి చూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలనిప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి చిన్న పొరపాట్లుకు తావ్వివకుండా సజావుగా నిర్వహించాలన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్నవారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒంటిగంట తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి ఎవ్వరిని అనుమతించకూడదనీ, మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని,కౌంటింగ్ ప్రక్రియలో చిన్న తప్పిదాలకు తావ్వివకుండా ప్రశాంతగా కౌంటింగ్ చేపట్టాలని కలెక్టర్ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులను ఆదేశించారు.

# వేములవాడ చేరిన ఓయాసిస్ జనని యాత్ర

**-- సమాజాల్లో ఫెర్టిలిటీ అవగాహన పెంపొందించడానికి మరో ముందడుగు**

**- ఉచిత కన్సల్టేషన్లు, ఉచిత ఫెర్టిలిటీ పరీక్షలు, శాస్త్రాధారిత అందించే దేశవ్యాప్త ఉద్యమం**





**ఖైరతాబాద్, డిసెంబర్ 17 (ఆంధ్రప్రభ)** : భారతదేశంలో అత్యంత విశ్వసనీయ రీప్రొడక్టివ్ మెడిసిన్ సంస్థల్లో ఒకటైన ఓయాసిస్ ఫెర్టిలిటీ, దేశవ్యాప్తంగా ఫెర్టిలిటీ అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన ఓయాసిస్ జనని యాత్ర వేములవాడ చేరిందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగరంలో విడుదల చేసిన ఓ ప్రకటన ద్వారా వారు మాట్లాడుతూ టైర్ 1, 2, 3 ప్రాంతాల్లో ఫెర్టిలిటీ అవగాహన, నిపుణుల మార్గదర్శకం, ఫెర్టిలిటీ స్క్రీనింగ్ సేవలను నేరుగా ప్రజలకు అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఎం ఎల్ ఏ శ్రీ చింతకుంట విజయ రమణా రవు, వ్యవసాయ కమిటీ వైస్ చైర్మెన్ రాకేష్, వేములవాడ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొమరయ్య, కరీంనగర్ కే ఓ జి ఎస్ ప్రెసిడెంట్ డా పద్మలత, కాంగ్రెస్ బ్లాక్ ప్రెసిడెంట్ వెంకట స్వామి మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, వస్తాద్ కృష్ణ, దైత కుమార్, విద్యాసాగర్ హాజరై, ఫెర్టిలిటీ అవగాహనను కుటుంబాలకు దగ్గర చేస్తూ, సమాజ స్థాయి ఆరోగ్య చైతన్యాన్ని బలోపేతం చేస్తున్న ఓయాసిస్ ఫెర్టిలిటీ ప్రయత్నాలను అభినందించారన్నారు. జీవనశైలి మార్పులు, ఆలస్య వివాహాలు, శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, ఓయాసిస్ జనని యాత్ర బస్సు దంపతులకు ఉచిత ఫెర్టిలిటీ సంప్రదింపులు, ఉచిత ఎ ఎం హెచ్ పరీక్ష, ఉచిత వీర్య పరీక్ష, ఉచిత హీమోగ్లోబిన్ పరీక్షలు వంటి సేవలను అందిస్తోంది. శుభ్రమైన, సురక్షితమైన నమూనా సేకరణ ప్రాంతాలతో ఈ సేవలు మరింత సౌకర్యవంతంగా అందించబడుతున్నాయి. వేములవాడ తర్వాత ఈ జనని యాత్ర పెద్దపల్లి, గుంతకల్లు, ఎమ్మిగనూరు ప్రాంతాలకు వెళ్లి మరిన్ని సముదాయాలకు అవగాహనను తీసుకెళుందన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎం ఎల్ ఏ చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, "శాస్త్రీయ సమాచారం సమాజానికి చేరితే కుటుంబాలు శక్తిమంతం అవుతాయి, భయాలు, అపోహలు తొలగుతాయి, ఆరోగ్యకరమైన నిర్ణయాలు తీసుకోగలుగుతారు. నిపుణులను కుటుంబాలకు చేరువ చేసి, వారికి అవగాహనతో శక్తినిస్తున్న ఓయాసిస్ ఫెర్టిలిటీని నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను." అని అన్నారు

# బస్సు సర్వీస్ పునరుద్ధరించిన డీఎంకు సముద్రాల సుధాకర్ ఘన సత్కారం

**ఇచ్చిన హామీ నెరవేర్చి జయప్రకాష్ నగర్ కాలనీవాసుల అభినందనలు అందుకున్న సుధాకర్**



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)** కుంట్లూరు రెవెన్యూ పరిధిలోని జయప్రకాష్ నగర్ కు జయ ప్రకాష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తికి స్పందించి బస్ సర్వీసును పునరు ద్ధరి ంచిన హయత్ నగర్ డిపో 1 మేనేజర్ విజయ్ కుమార్ ను జయప్రకాష్ నగర్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు సముద్రాల సుధాకర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘన ంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కరోనా సమయానికి ముందు నుం డి తమ కాలనీకి బస్సు సర్వీసును నిలిపివేయడం జరిగిందన్నారు. దీంతో తమ కాలనీవాసులు బయటకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఇటీవల జయ ప్రకాష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే మన కాలనీకి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, కాలనీ అధ్యక్షుడిగా తాను గెలవగానే ఆ దిశగా హయత్ నగర్ ఆర్టీసీ అధికారులతో మాట్లాడి తమ కాలనీ నుండి అఫ్జల్గంజ్ కు తిరిగి అఫ్జల్గంజ్ నుండి తమ కాలనీకి ఉదయం సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయించడం జరిగింది అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తమ కాలనీకి బస్సు సౌకర్యాన్ని కల్పించిన అధ్యక్షుడు సముద్రాల సుధాకర్ ను కాలనీవాసులు అభినందించారు.

# విజయ్ ఠాకూర్ గార్డెన్ లో కన్నుల పండువగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**- అయ్యప్ప శరణు ఘోషతో మారు మ్రోగిన హిమాయత్ నగర్ గ్రామం**



**మొయినాబాద్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి )** స్వామియే శరణం అయ్యప్ప అయ్యప్ప శరణం స్వామియే శరణం శరణం అయ్యప్ప శరణం అంటూ అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మండల పరిధిలోని హిమయత్ నగర్ గ్రామం మారుమ్రోగింది. బుధవారం ఉదయం సన్నిధానం స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహొత్సవం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. గురుస్వాముల నేతృత్వంలో జరిగిన పూజా కార్యక్రమంలో వందలాది మంది అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప నామ స్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అయ్యప్ప స్వాములు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అయ్యప్ప స్వామిని కీర్తిస్తూ మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. 18 పడి మెట్లకు పూజలు చేశారు. అనంతరం ఇరుముడులు కట్టుకుని అయ్యప్ప స్వాములు శబరిమలకు బయల్దేరారు. అనంతరం, స్వాములకు, భక్తులకు మురళి గురుస్వామి, కుమార్ యాదవ్ గురు స్వామి, అరుణ్ గురు స్వామి, ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సన్నిధానం గురు స్వామి మహేందర్ యాదవ్ గురుస్వామి, ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, రాఘవేందర్ గురుస్వామి, వెంకటేష్ గురు స్వామి, సురేష్ గురు స్వామి, దత్తు గురుస్వామి, యాదగిరి గురు స్వామి, హరీష్ గురుస్వామి, నవీన్ గౌడ్ స్వామి, మంగలి శ్రీను స్వామి, శివ సాయి స్వామి, సన్నీ యాదవ్ స్వామి , ప్రేమ్ స్వామి, నవీన్ స్వామి, భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# మైనార్టీల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**- మంత్రి మహ్మద్ ఆజారుద్దీన్**



**శామీర్ పేట్, డిసెంబర్ 17, (ప్రజాజ్యోతి)** మైనార్టీల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మైనార్టీ శాఖ మంత్రి అజారుద్దీన్ అన్నారు. బుధవారం శామీర్ పేట్ కు చెందిన రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు మహ్మద్ ముజీబుద్దీన్, చైర్మన్ కుస్రుపాషా బియబాని లు బుధవారం రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి రాష్టంలోని మైనార్టీ ప్రజల సమస్యలను పరిశీలించీ పరిష్కరించాలని ఈ సందర్బంగా వారు మంత్రి ని కోరారు. మైనార్టీలకు అండగా ఉంటానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి అజారుద్దీన్ హామీ ఇచ్చినట్లు ముజీబుద్దీన్ తెలిపారు.

# మహేశ్వరం కందుకూరులో మూడవ విడత ప్రశాంతం ముగిసిన పోలింగ్

**- ఓటేసేందుకు బారులు తీరిన ఓటర్లు**





**మహేశ్వరం, డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం కందుకూరు మండల కేంద్రాలలో స్థానిక ఎన్నికల భాగంగా మహేశ్వరం 80.01 పోలింగ్ నమోదు అయ్యింది. కందుకూరు మండల కేంద్రాలలో 86.73 శాతం పోలింగ్ నమోదయింది. మూడో విడత ఎన్నికల్లో కందుకూరు, మహేశ్వరం మండల కేంద్రాల్లో వివిధ గ్రామాలలో పోలింగ్ భారీగా నమోదయింది. ఓటర్లు ఉదయం 7 గంటల నుండి ఒంటిగంట వరకు పోలింగ్ లో పాల్గొన్నారు. ఉదయం నుండి గంట వరకు ఓటర్లు బారులు తీరారు. ముఖ్యంగా హైదరాబాద్ వివిధ ప్రాంతాలలో ఉన్న ఓటర్లు ఓటు వేయడానికి ఉత్సాహం చూపించారు. వివిధ రాజకీయ పార్టీలు సర్పంచిగా నిలబడిన అభ్యర్థులు బయట ప్రాంతంలోని ఓటర్లను రప్పించగలిగారు. మహేశ్వరం కందుకూరులో ముగిసే సమయానికి ఓటర్లు బారులు తీరారు. పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛిన సంఘటన జరగకుండా కందుకూరు మహేశ్వరం సిబ్బంది గట్టి చర్యలు తీసుకున్నారు. జరుగుతున్న సమయంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పోలింగ్ తీరును పరిశీలించారు. మహేశ్వరం కందుకూరు మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించారు ఎలాంటి అవార్చన సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు మధ్య ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది.

# న్యూబోయిన్‌పల్లి వార్డు ఒకటలో అభివృద్ధి పనులపై స్థల పరిశీలన



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 17. (ప్రజా జ్యోతి):** న్యూ బోయిన్‌పల్లి, ఒకటవ వార్డు పరిసర ప్రాంతాల్లో బుధవారం చేపట్టవలసిన అభివృద్ధి పనులపై కంటోన్మెంట్ ఏ ఈ రాజేశ్వరరావు తో కలిసి జక్కుల మహేశ్వర్ రెడ్డి స్థల పరిశీలన నిర్వహించారు. ఈ పరిశీలన సందర్భంగా న్యూ బోయిన్‌పల్లి పరిసర ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి పలు అంశాలను సంబంధిత ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పంప్ హౌస్ సమీపంలో రూ. 1.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న గ్రంథాలయ భవనం కోసం కేటాయించిన భూమిని పరిశీలించారు. అలాగే ప్రాంతంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ లైన్లు ఏర్పాటు చేయడం, వర్షపు నీటి కాలువలు (స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్) నిర్మాణం చేపట్టడం, బీటీ రోడ్లు, సిమెంట్ కాంక్రీట్ రోడ్ల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా, న్యూ బోయిన్‌పల్లి ఒకటవ వార్డు పరిసర ప్రాంతాల్లోని రోడ్లపై ఏర్పడిన గుంతలను తక్షణమే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# తూముకుంటకు బదులు శామీర్ పేట్ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

### -సికింద్రాబాద్ జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించిన బీజేపీ నాయకులు




**శామీర్ పేట్, డిసెంబర్ 17,(ప్రజాజ్యోతి)** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్‌కార్పోరేషన్ పరిధిలోని తూంకుంట డివిజన్ ను శామీర్ పేట్ డివిజన్ గా మార్చాలని శామీర్ పేట్ మండల బీజేపీ నాయకులు సికింద్రాబాద్ జోనల్ కమీషనరు విజ్ఞప్తి చేశారు. బుధవారం శామీర్ పేట్ మండల బీజేపీ నాయకులు సికింద్రాబాద్ లోని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ జోనల్ కార్యాలయానికి వెళ్ళి కమీషనర్ ను కలసి వినతి పత్రాన్ని అందజేశారు. శామీర్ పేట్ పరిధిలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చెందిన ఎన్నో విద్యా సంస్థలు, పరిశ్రమలు ఉన్నందున తూంకుట డివిజన్‌కు బదులు శామీర్ పేట్ డివిజన్‌గా ఏర్పాటు చేయాలనీ,ఈ విషయంపై సంబందిత ప్రభుత్వ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి గ్రేటర్ శామీర్ పేట్ డివిజన్ గా మార్చాలని గ్రేటర్ సికిం ద్రాబాద్ జోన్ కమీషనర్ ను కోరారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో బీజేపీ నాయకులు పవన్ గౌడ్,బోయిని శివ, వంగ శ్రీకాంత్, రవికిరణ్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, దుర్గా ప్రసాద్, కార్తిక్ రెడ్డి, అనిల్ రెడ్డి, ప్రవీణ్, హరి తదితర నాయకులు పాల్గొన్నారు.

# రావిరాల గ్రామ పేరుతో ప్రత్యేక డివిజన్ గా ప్రకటించాలి

### -తుక్కుగూడ జిహెచ్ఎంసి కమిషనర్ ను కలిసి వింత పత్రం అందజేసిన
### - సర్దార్ పటేల్ యువజన సంఘం అధ్యక్షులు పులియోజు వెంకటాచారి
### - ప్రధాన కార్యదర్శి పాల్వాయి నవీన్ కుమార్



**మహేశ్వరం డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి** రావిరాల గ్రామ పేరుతో ప్రత్యేక డివిజన్ గా ప్రకటించాలని సర్దార్ పటేల్ యువజన సంఘం అధ్యక్షులు పులియోజు వెంకటాచారి,ప్రధాన కార్యదర్శి పాల్వాయి నవీన్ కుమార్ తుక్కుగూడ జిహెచ్ఎంసి కమిషనర్ ను కలిసి వింత పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రేటర్ హైదరాబాదులోని 300 ల వార్డులలో రావిరాలలో గల ఐదు వార్డులను రెండు ముక్కలుగా చీల్చి ఒక ముక్కను 66వ వార్డు తుక్కుగూడలో రెండో ముక్కను 67వ వార్డు ఇమామ్ గూడలో కలపడం జరిగిందని ఇలా చేయడం సరైన విధానం కాదని అతి పెద్ద రెవిన్యూ, ఓటు బ్యాంకు కలిగిన రావిరాల గ్రామంలోని ఐదు వార్డులతో రావిరాల గ్రామ పేరుతో ప్రత్యేక వార్డును ప్రకటించాలని సర్దార్ పటేల్ యువజన సంఘం రావిరాల తరపున ప్రభుత్వానికి వినతి పత్రాన్ని సమర్పించారు. వెంటనే రావిరాల గ్రామాన్ని ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పులియోజు వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి పాల్వాయి నవీన్ కుమార్, కోశాధికారి లింగం వికాస్ ముదిరాజ్,వ్యాయామ కార్యదర్శి గున్నాల మల్లేష్ యాదవ్, మాజీ అధ్యక్షులు పోలెమోని సీయోధన్ ముదిరాజ్,మాజీ ఉపాధ్యక్షులు గుణాల వీరేష్ యాదవ్ పాల్గొన్నారు.

# రీకౌంటింగ్ కోరిన అభ్యర్థి తిరస్కరించిన ఆర్వో

### -ఆర్వో రిగ్గింగ్ కు పాల్పడినట్లు అనుమానం
### -లెక్కింపులో ఓ బ్యాలెట్ పత్రం మాయం!
### -మొదటి విడత ఎన్నికలలో గాజీపూర్ పంచాయతీలో ఘటన
### -ఎన్నికల అధికారి వ్యవహారంపై విచారణ చేపట్టాలని
### -జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన తలారి సుశీల



**తాండూరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:-** ఈనెల 11న జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలలో అవకతవకలకు పాల్పడిన ఆర్వో పై తక్షణం చర్యలు తీసుకోవాలని పెద్దేముల్ మండలం గాజిపూర్ గ్రామానికి చెందిన తలారి సుశీల ( ఓటమి అభ్యర్థి) జిల్లా కలెక్టర్కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రత్యార్థి అభ్యర్థి భర్త తలారి వీరప్ప మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామ పంచాయతి ఎన్నికలు 11డిసెంబర్ 2025 గురువారం రోజు జరిగిన మొదటి విడత ఎన్నికల ఫలితాల విడుదల క్రమంలో అనుమానం వచ్చిన ప్రత్యర్థి అభ్యర్థి తలారి సుశీల రీకౌంటింగ్ చేయాలని ఆర్వో( ఎన్నికల రిటర్నింగ్ అధికారి )కి లికిత పూర్వకమైన ఆఫ్పిలు చేసినప్పటికీ ఎన్నికల అధికారి తిరస్కరించాడనే విషయాన్నీ ఫిర్యాదులో పేర్కొన్నట్లు ప్రత్యార్ధి అభ్యర్థి భర్త తలారి వీరప్ప చెప్పారు. లెక్కింపు చేసే క్రమంలో ఆర్వో రమేష్ కు ఓ ఫోన్ కాల్ వచ్చిందని తదుపరి ఆయన ప్రవర్తనలో మార్పు గమనించామని చెప్పారు. తదుపరి స్పందించిన ఆర్వో ప్రత్యర్థి అభ్యర్థి విన్నపాన్ని తిరస్కరించి రికౌంటింగ్ చేయడం కుదరదని చెప్పినట్లు వివరించారు. ఆ ఫోన్ కాల్ ఎవరిదని ప్రశ్నించిన ప్రత్యర్థులకు ఉన్నతాధికారుల ద్వారా వచ్చిందని బ్యాలెట్ పత్రాలను రికౌంటింగ్ చేయడం కుదరదని పొంతన లేని సమాధానం చెప్పడంతోనే ఆ అధికారిపై అనుమానం వచ్చిందని చెప్పారు. ఇట్టి మనవిని స్వీకరించి తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్కు కోరినట్లు చెప్పారు.

# గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

### -మల్కాపూర్ సర్పంచ్ పండరిని అభినందించిన
### -తాండూరు ఎమ్మెల్యే బీఎంఆర్



తాండూరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:-తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ఎస్ పండరి, వార్డ్ సభ్యులను తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు చెప్పారు. బుధవారం రోజు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశామని మల్కాపూర్ నూతన సర్పంచ్ ఎస్ పండరీ చెప్పారు. గ్రామ ప్రజల ఆశయాన్ని నెరవేర్చడం కోసం గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కారనికి ప్రణాళికలు సిద్ధం చేసే విధంగా ముందుకు వెళ్లాలని చెప్పారు. గ్రామ అభివృద్ధి కోసం తనవంతుగా సహాయ సహాకరలు ఉంటాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో వార్డు సభ్యులు, గ్రామస్తులు, పలువురు కార్యకర్తలు, గ్రామ పెద్దలు ఉన్నారు.

# వికారాబాద్‌లో డా. మెతుకు ఆనంద్‌ను కలిసిన నూతన సర్పంచులు

**తవికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లిలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌ను నూతనంగా ఎన్నికైన సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోమిన్‌పేట్ మండలం టేకులపల్లి సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి, ఎన్కతల సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్, దుర్గం చెరువు సర్పంచ్ లావణ్య మోహన్, కాస్లాబాద్ సర్పంచ్ మధుర వేణి మోహన్, కేసారం సర్పంచ్ కృష్ణ, లచ్చునాయక్ తండా సర్పంచ్ చోహన్ లక్ష్మి బాయి, దారూర్ మండలం మోమిన్ కుర్దు సర్పంచ్ ప్రభు గౌడ్, మర్పల్లి మండలం సిరిపురం సర్పంచ్ సంగీత కృష్ణ రెడ్డి పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సేవలో సమన్వయంతో పనిచేయాలని డా. మెతుకు ఆనంద్ సూచించారు.



# గ్రామ అభివృద్ధి కోసం సమన్వయంతో పని చేయాలి

**-కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎల్మకన్నా సర్పంచు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు**

**-శుభాకాంక్షలు చెప్పిన తాండూరు ఎమ్మెల్యే బీఎంఆర్**



**తాండూరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:-** ఈనెల 11న జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గ్రామ సర్పంచుగా విజయం సాధించిన ఎల్మ కన్న సర్పంచ్ బ్యాగరీ నరేష్, ఉప సర్పంచ్ బాలప్ప లను తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, అభినం దించి శుభాకాంక్షలు చెప్పారు. బుధవారం రోజు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బ్యాగరి నరేష్ తో పాటు ఉపసర్పంచ్ బోయిని బాల ప్ప,వార్డు సభ్యులు నర్సిము లు,బాలప్ప, శామప్ప,మంగమ్మ, రేణుక పలు వురు గ్రామ పెద్దలు, కార్యక ర్తలు హైదరాబాదులోని ఎమ్మెల్యే ని వాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నరేష్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం అందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అవసరమైన నిధులను తాను ఇవ్వడంతో పాటు తన సహాయ సహకారం ఎప్పటికీ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ యువకులు స్థానిక నాయకులు ఉన్నారు.



## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన

# మూడో విడత ఎన్నికల ప్రక్రియ

**- 83.56 శాతం పోలింగ్ జరిగింది**

**- మూడు విడతలు ముగిసిన ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది**

**- కోడు అతిక్రమించిన వారిపై చర్యలు ఉంటాయి**

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మూడవ విడత ఎన్నికల ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడించారు. జిల్లాలోని ఐదు మండలాల్లో నిర్వహించిన మూడవ విడత ఎన్నికల్లో మొత్తం 83.56 శాతం పోలింగ్ నమోదు కావడం ప్రజాస్వామ్యంపై గ్రామీణ ప్రజల్లో ఉన్న అవగాహనకు నిదర్శనమని ఆయన తెలిపారు. పంచాయతీ ఎన్నికలు సజావుగా, పకడ్బందీగా జరిగేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది పరస్పర సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించడం వల్ల ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా సాగిందన్నారు. ఎన్నికల సందర్భంగా ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. మొదటి, రెండవ ,మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు కానీ ఎవ్వరు విజయోత్సవ ర్యాలీలు, బహిరంగ సమావేశాలు, ఊరేగింపులు జరుపుకోవద్దని,గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలు పూర్తి అయినా కూడా, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను జారీ చేసే వరకు కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. నియమ నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని అన్నారు.

# పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ గ్రామం సయ్యద్ పల్లి లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

**పరిగి, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):** పేస్%-%3 పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ గ్రామమైన సయ్యద్ పల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పేస్%-%3 ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజేలు, ఇతర వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం సి సి) అమలులో ఉన్నంతకాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని, నిబంధనలను అతిక్రమించిన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలు, నాయకులు అలాగే అభ్యర్థులు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.



# మహా పడిపూజలో పాల్గొనండి

**-మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని ఆహ్వానించిన చెన్గేష్‌పూర్ సర్పంచ్**



**తాండూరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి :-** ఈ నెల 22న తాండూరు మండలం చెన్‌గేష్ పూర్ గ్రామంలో జరుప తలపెట్టిన శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమానికి తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిని కలిసిన చెన్ గేష్ పూర్ గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ గౌడ్ మహా పడి పూజ కార్యక్రమానికి రావాలని కోరినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నూతనంగా ఎన్నికైన వై ప్రవీణ్ కుమార్ గౌడ్ ను సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. అలాగే రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం కోసం కృషి చేయాలని సూచించినట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆర్ బీం రెడ్డి,ప్రశాంత్ గౌడ్ ఉన్నారు.

# మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ముద్దు,కొత్త బిల్లు వద్దు



**యాలాల్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి** యాలాల్ మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు వ్యతిరేకం తీసుకొస్తున్న చట్టంను ఉపసంహరించుకోవాలనీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప ఒక ప్రకటన లో పేర్కొన్నారు... ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... మోడీ ప్రభుత్యం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను రద్దు చేసి, 2025 పేరుతో 197 బిల్లును తెచ్చారని ఈ బిల్లు చట్టమైతే ఉపాధి హామీ చట్టం తల లేని మొండంగా తయారు అవుతుంది ఆవేదన వెలిలబుచ్చారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్ 2047 లో భాగం చేస్తూ గ్యారంటీ రోజగార్ అజీవిక మిషన్ (గ్రామీణ) వీబీ – గా రామ్ జి 2025 బిల్లు తెచ్చారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎందుకు రద్దు చెయ్యబోతున్నారని.. ఈ చట్టం ఉపయోగం లేదు అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. కొత్త చట్టం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం మెరుగు పరిచే చర్యలు ఏమిటి అని వారు అన్నారు. ఈ కొత్త బిల్లు ఉన్న ఉపాధిని లేకుండా చేస్తున్నదని, పనిదినాలు 125 రోజులకు పెంచుతున్నట్టు చెప్పి 60 రోజులు పని నిషేధం విధించారని, వ్యవసాయ సీజన్ లో రైతులకు కూలీల కొరత లేకుండా అని రైతుల ముసుగు తగిలించారని విమర్శించారు. ఇప్పటి వరకు 90% ఉపాధి హామీ పనుల నిధులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 10% వాటా దళం ఉండేదని ఇప్పుడు 40 % వాటా రాష్ట్రాలు ఇవ్వాలని చెప్పటం కేంద్ర ప్రభుత్వం ఈ చట్టం ఎత్తివేయాలనె కుట్రలో భాగంగానే రాష్ట్రాలపై భారం వెయ్యటం మని అన్నారు. పనులను 4 రకాలుగా విభజించి కోట్ల రూపాయల పనులను చేర్చారని అంటే యంత్రాలు , కాంట్రాక్టర్లకు ఉపాధి హామీగా మార్చటమే కదా అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే రాష్టలాల్లో ఎక్కువ వేతనాలు ఉంటే అవే కనీస వేతనాలుగా ఉండాలని ఇప్పుడు ఉన్న దానిని కొత్త బిల్లులో రద్దు చేశారని, ద్రవ్యోల్బణం ఆధారంగా వేతనాలు పెరగాలని ఉన్న నిబంధన ఇప్పుడు తొలిగించారని అన్నారు. ఆధార్ నిబంధన కచ్చితంగా అమలు చేయడం లేదని సుప్రీం కోర్టుకు స్పష్టం చేసి ఇప్పటికే ఉపాధికి ఆధార్ లింక్ ,కొలతలతో వేతనాలు ఇస్తూ రెండు పూటల హాజరు , కేయైసి చట్ట విరుద్ధంగా పెట్టారని ఆందోళనకు చేస్తుంటే ఇప్పుడు బయమెట్రిక్,ఏఐ జీపీఎస్ ను చట్ట బద్ధం చెయ్యటం కంటే పేదలను ఉపాధి హామీ నుండి తొలగించడం తప్ప మరొకటి కాదని విమర్శించారు. ఇలాంటి అనేక అంశాలు ఉపాధి హామీ చట్టానికి వ్యతిరేకంగా అనేకం ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మౌలిక స్ఫూర్తికి పూర్తిగా నిర్వీర్యం రద్దు ఇప్పుడున్న ఉపాధి చట్టం ఉందని అన్నారు. జీవితవవసరాలు అజీవికగా మార్చటం అంటే ఉపాధి హామీ లక్ష్యంపై దాడి చేయడం తప్ప మరేమీ కాదన్నారు. గ్రామాల్లో పడిపోతున్న ఉపాధి పని దినాల వలన పేదలు బ్రతక లేరని ప్రభుత్య భాద్యతగా భావించి 100 రోజు ఉపాధి చట్టంగా వచ్చిందని. ఇప్పుడు మిషన్ గా మార్చటం వల్ల ఉపాధి అవకాశాలు మరింత కుదించటం కోసం ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకొచ్చింది అని అన్నారు. ఈ కొత్త బిల్లు ఉపాధిని హరించేదిగా కొద్ది మేరకు ఉన్న ఉపాధి అవకాశాలు కూడా లేకుండా పోతవని అందుకే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టటమే ఉండాలని , 2025 బిల్లు వద్దే వద్దని ఈ బిల్లుకు వ్యతిరేకంగా దేశవేపితంగా ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు, పేదలు ఐక్యంగా ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు.